RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG
మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శుక్రవారం 04 అక్టోబర్ 2024

Digital Edition

## రాజకీయ ఊపు..

### గంటలో పార్టీ మారిన మాజీ ఎంపీ



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఐదేళ్ల తర్వాత మాజీ ఎంపీ అశోక్ తన్వర్ కాంగ్రెస్లో చేరారు. మహేంద్రగఢ్ ర్యాలీలో రాహుల్ గాంధీ సమక్షంలో తన్వర్ కాంగ్రెస్లో చేరారు. అతని ప్రధా ప్రత్యర్థి భూపిందర్ సింగ్ హుడా కూడా అదే వేదికపై ఉండటం విశేషం.ఐదేళ్ల తర్వాత మాజీ ఎంపీ అశోక్ తన్వర్ కాంగ్రెస్లో చేరారు. మహేంద్రగఢ్ ర్యాలీలో రాహుల్ గాంధీ సమక్షంలో తన్వర్ కాంగ్రెస్లో చేరారు. అతని ప్రధాన ప్రత్యర్థి భూపిందర్ సింగ్ హుడా కూడా అదే వేదికపై ఉండటం విశేషం. ఆసక్తికరమైన విషయమేమిటంటే, కాంగ్రెస్లో చేరడానికి గంట ముందు వరకు, అశోక్ తన్వర్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.అశోక్ తన్వర్ మధ్యాహ్నం 12 గంటలకు నల్వాలో రణధీర్ పరిహార్కు అనుకూలంగా ప్రచారం చేస్తూ కనిపించారు. ప్రచారంలో ఆయనతో పాటు బీజేపీ సీనియర్ నేత కుల్దీప్ బిష్ణోయ్, రాజస్థాన్ మాజీ ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోడ్ ఉన్నారు. ఈ సమయంలోనే మరోసారి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తన్వర్ అంతకుముందు జింద్లో ర్యాలీ నిర్వహించారు. ఇక్కడ అభ్యర్థి రామ్కుమార్ గౌతమ్కు ఓటు వేయాలని ఆయన కోరారు.2024 లోక్సభ ఎన్నికల్లో సిర్సా నుంచి అశోక్ తన్వర్ను బీజేపీ అభ్యర్థిగా చేసింది. అయితే, కాంగ్రెస్కు చెందిన కుమారి సెల్జా ఆయనను ఓడించారు. అశోక్ తన్వర్తో చేరడానికి ముందు సెల్జా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీని కూడా కలిశారు. సెల్జా, సోనియాల భేటీలో తన్వర్ ఎంట్రీకి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్లు చెబుతున్నారు. దీని తర్వాత తన్వర్ మహేంద్రగఢ్కు బయలుదేరారు.అశోక్ తన్వార్ 2019కి ముందు హర్యానా కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికలకు ముందు, పార్టీ అతని స్థానంలో సెల్జాకు అవకాశం కల్పించింది. దీంతో ఆగ్రహించిన తన్వర్ పార్టీని వీడి ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. కొన్ని నెలలపాటు ఆప్లో ఉన్న తన్వర్ మమతా బెనర్జీ పార్టీ తృణమూల్ కాంగ్రెస్లో చేరారు. అయితే అక్కడ కూడా విజయం సాధించలేకపోయాడు. ఆ తర్వాత తన్వర్ బీజేపీలో చేరారు. లోక్సభ ఎన్నికల్లో హర్యానాలోని సిర్సా స్థానం నుంచి తన్వర్ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. అయితే తాజాగా తన్వర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని భావించారు. అందుకు ఆయనకు టిక్కెట్ దక్కలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటి నుంచి కాంగ్రెస్లోకి తిరిగి వచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు

## కేటీఆర్, బండి సంజయ్, హరీష్ రావు నా మిత్రులు.

**మన సాక్షి గొంతుక డెస్క్**



కేటీఆర్, బండి సంజయ్, హరీష్ రావు నా మిత్రులు. కేవలం రాజకీయ అభిప్రాయాలు మాత్రమే వేరు' అంటూ కామెంట్స్ చేశారు.మంత్రి శ్రీధర్ బాబు గురువారం మీడియాతో మాట్లాడుతూ.. మూసీ అభివృద్ధి, సంక్షేమంపై చాలెంజ్ చేస్తాం. కత్తుల యుద్ధం చేస్తా అంటే నాలుగేళ్ల తర్వాత చేద్దాం. సంచులు మోసింది వాళ్లే అందుకే అదే గుర్తుకు వస్తుంది. ఇష్టారాజ్యం, అడ్డుగోలుగా బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు. రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తే సహించేది లేదు. పార్టీ పరంగా ఏమైనా తప్పులు జరిగితే రాహుల్ గాంధీ సరిచేస్తారు. అంతేగానీ మూసీ ప్రాజెక్టు రాహుల్ గాంధీకి ఏం సంబంధం లేదు. రాహుల్ గాంధీపై విమర్శలు చేసి రెండు రోజులు వార్తల్లోఉండాలిఅనుకుంటున్నారు.డిజిటల్ కార్డుల కార్యక్రమంలో ఈటల రాజేందర్కు ఆహ్వానం అందలేదు అంటే సమీక్ష చేస్తాం.డిజిటల్ కార్డుల కార్యక్రమంలో ఈటల రాజేందర్కు ఆహ్వానం అందలేదు అంటే సమీక్ష చేస్తాం. ప్రోటోకాల్ అంశంలో ఎక్కడ తప్పు జరిగిందో రివ్యూ చేస్తాం. ప్రభుత్వ కార్యక్రమాలను కావాలనే బీఆర్ఎస్ నేతలు బద్నాం చేస్తున్నారు. జహీరాబాద్కు పొల్యూషన్ కంపెనీలు అని హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నాం.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచం

**మన సాక్షి గొంతుక డెస్క్**

సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరవేసేందుకే డిజిటల్ కార్డులని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్ కార్డులు రావని.. ప్రజలు తమకు అధికారం ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ లో కుటుంబ డిజిటల్ కార్డుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు."సంక్షేమ పథకాలు అందరికీ తీసుకురావాలనే కుటుంబ డిజిటల్ కార్డులు ఇవ్వాలని ఆలోచించాం. రేషన్ కార్డు కోసం ప్రజలు పదేళ్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగారు. కొత్తగా కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.



## భవిష్యత్ కోసమే ఆలోచన

**మన సాక్షి గొంతుక డెస్క్**




పేదలను అడ్డం పెట్టుకొని ఫాం హౌస్ లు కాపాడాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ఆక్రమించిన వారికి ఎలా సాయం చేద్దాం అనేది చెప్పండి? డబుల్ బెడ్ రూం ఇచ్చామని, చదువుకు స్కూల్ పెడుతున్నామని, ఈటెల కు వచ్చిన దుఃఖం ఏంది? వాళ్ళు బాగుండటం ఇష్టం లేదా? అని ప్రశ్నించారు. చెరువుల్లో నిర్మాణాలు తొలగించాల్సిందే అని, నాలా లాపై నిర్మాణాలు తొలగించాల్సిందే అని స్పష్టం చేశారు. మూసీ బాధితులకు ఇల్లు తో పాటు, ఖర్చులకు రూ.15 వేలు ఇచ్చామన్నారు.సికింద్రాబాద్ లోని సిఖ్ కాలనీలో ఫ్యామిలీ డిజిటల్ కార్డ్ పైలట్ కార్యక్రమాన్ని నేడు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నల్గొండలో అడుగు పెట్టండి.. మూసీ తో పంటలు ఎంత కాలుష్యమవుతున్నాయని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. . నల్గొండ ప్రజా కోసం ప్రక్షాళన చేయాలన్నారు. తాను భవిష్యత్ కోసం ఆలోచన చేస్తున్నాని, అయితే కేటీఆర్.. అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. సబితమ్మ పేద అరుపులు అరవకు అని అన్నారు. మీ ముగ్గురు కొడుకుల ఫాం హౌస్ లు లేవా..? అని ప్రశ్నించారు. మీ ఫామ్ హౌస్ ల లెక్క కూడా ఉందని చెప్పారు. హరీష్ రావుకు అమీన్ పూర్ లో ఫాం హౌజ్ ఉంది కదా? అది అక్రమం కాదా..? అని ప్రశ్నించారు.గత ప్రభుత్వం చేసింది రెండే రెండు అని, ఒకటి తప్పులు.. రెండోది అప్పులు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అప్పులు..తప్పులతో రాష్ట్రం నిండా మునిగిందని చెప్పారు. సబితా ఇంద్రారెడ్డి ఫాం హౌస్ కూలగొట్టాలా వద్దా..? అని ప్రశ్నించారు. కిరాయి మనుషులతో.. బావ బామ్మర్ది లు ధర్నాలు చేయిస్తున్నారని ఆరోపించారు. మూసీని అడ్డం పెట్టుకుని ఎన్ని రోజులు రాజకీయం చేస్తారని, మూసీ పేదలకు ఇండ్లు ఇవ్వాలా వద్దా? అని ప్రశ్నించారు. నమ్మి మోస పోయినా పేదలకు పరిహారం ఇద్దాం రండి అన్నారు.ఎంపీగా ఉన్న ఈటల రాజేందర్పై రేవంత్ డిపడ్డారు. ప్రధాని మోదీ సబర్మతి రివర్ అభివృద్ధి చేసుకోవచ్చు.. తెలంగాణలో మూసీ నది అభివృద్ధి చేస్తామంటే%ా% చేయొద్దంటే ఎలా? అని ప్రశ్నించారు. కేటీఆర్..హరీశ్ ముందు రోజు మాట్లాడతారని, ఆ మరుచటి రోజు వాళ్లు మాట్లాడిన కాగితం పట్టుకుని ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేస్తారని చెప్పారు. పార్టీ మారినా పాత పార్టీ గత్తర వాసన పోవడం లేదని విమర్శించారు.సెక్రటేరియట్కు రండి%ా% చెరువులు ఆక్రమించుకునేదెవరో చర్చిద్దాంకేటీఆర్, హరీశ్ ఇదరూ సెక్రటేరియట్కు రండి అని, చెరువు ఎవరు ఆక్రమించుకున్నారో చర్చిద్దామని రేవంత్ అన్నారు. హైదరాబాద్ చెరువుల లెక్క తీద్దామని, ఎవరు ఆక్రమణ చేశారు.. ఎవరు వెంచర్ వేశారు.. అనేది లెక్క తీద్దాం అని అన్నారు. తాగు నీరు అందించే చెరువుల్లో ఫాం హౌస్ కట్టుకున్నారని మండిపడ్డారు.

## వారాహి సభలో పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



తిరుపతిలో వారాహి బహిరంగ సభలో డిప్యూటీ నీ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్య చేశారు. కలియుగ దైవానికి అపచారం జరిగితే ఊరుకుంటామా అంటూ పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించమని స్పష్టంచేశారు. 11 సీట్లకు భగవంతుడు కుదించినా బుద్ధిరాలేదంటూ వైసీపీ పై ఫైర్ అయ్యారు.తిరుపతిలో వారాహి బహిరంగ సభలో డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కలియుగ దైవానికి అపచారం జరిగితే ఊరుకుంటామా అంటూ పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించమని స్పష్టంచేశారు. 11 సీట్లకు భగవంతుడు కుదించినా బుద్ధిరాలేదంటూ వైసీపీ పై ఫైర్ అయ్యారు. హిందువుగా సనాతన ధర్మాన్ని ఆరాధిస్తానని.. ఇస్లాం, క్రిస్టియన్, సిక్కు, ఇతర మతా గౌరవిస్తానంటూ పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం చూపించేది సనాతన ధర్మం.. ప్రసాదంలో అపచారం జరిగింది.. ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే అవహేళన చేస్తారంటూ విమర్శించారు. కొందరు సూడో మేధావులు ఇష్టారీతిగా మాట్లాడుతున్నారని.. సనాతన ధర్మాన్ని కొందరు అంతం చేస్తామంటున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. జంతు కొవ్వుతో చేసిన నైవేద్యం శ్రీవారికి పెడతారు.. అవే లడ్డూలు అయోధ్య రామాలయానికి పంపుతారు.. రాముడి విగ్రహావిష్కరణపై రాహుల్ విమర్శలు చేస్తారంటూ ఫైర్ అయ్యారు.

## చంద్రబాబు వేధింపులు ఏమి చేయలేవు



**మన సాక్షి గొంతుక డెస్క్**

చంద్రబాబు వేధింపులు మనల్ని ఏమీచేయలేవని అన్నారు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి. ఈ వేధింపులు, కేసులు మనకు తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దేవుడు అన్ని విషయాలు చూస్తున్నాడు అనేందుకు తిరుమల లడ్డూ వివాదం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు.లడ్డూ విషయంలో విష ప్రచారం చేశారని, వారి ఎల్లోమీడియాను అడ్డంపెట్టుకుని గోబెల్స్ ప్రచారాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టిస్తారని, ఆ అబద్ధాన్ని మార్కెటింగ్ చేసి అమ్మేయగల సమర్థులని విమర్శలు గుప్పించారు. అయినా లడ్డూ వ్యవహారంలో గట్టిగా నిలబడి ప్రజలకు వాస్తవాలు వివరించగలిగామని తెలిపారు. చివరకు చంద్రబాబుకు దేవుడే మొట్టికాయలు వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.విచ్చలవిడిగా జూదం, క్లబ్బులు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీలు, నాయకులతో వైఎస్ జగన్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి సాగుతోందని ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో, నియోజకవర్గాల్లో జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని మండిపడ్డారు. ఇసుక, మద్యంల్లో స్కాంలు నడుస్తున్నాయని, స్టాక్యార్డుల్లో పెట్టిన ఇసుక మాయం అయిపోయిందని విమర్శలు గుప్పించారు. మొత్తం స్టాకుయార్డుల్లో నిల్వలను లూటీ చేశారన్న ఆయన.. ఇప్పుడు ఇసుక ఎక్కడ దొరకడం లేదని తెలిపారు. వైఎస్సార్సీపీ పాలనలో ఇసుక ధర కన్నా ఇప్పుడు ధర చాలా ఎక్కువ ఉందన్నారు.అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నా

# డ్యూయల్ ఫెస్ట్ పేరుతో చిత్రలేఖన, మట్టి బొమ్మల "తయారీ పోటీలు"

## -అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల





వరంగల్, అక్టోబర్ 03 (మన సాక్షి గొంతుక):

దసరా, బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ప్రతీ నెల నిర్వహించే చిత్రలేఖన పోటీల్లో భాగంగా ఈ నెల 6వ తేదీ "ఆదివారం" డ్యూయల్ ఫెస్ట్ పేరు తో చిత్రలేఖనం మరియు మట్టితో బొమ్మల తయారీ రెండు రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో జరుగబోయే ఈ పోటీలలో చిన్నారులు అధికంగా పాల్గొని వారి లోని ప్రతిభకు కార్య రూపం ఇచ్చి, దసరా సెలవులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 4విభాగాల్లో పోటీ ఉంటుందని ప్రతీ విభాగం లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఉంటాయని, పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయబడతాయని తెలిపారు. డ్రాయింగ్/ పెయింటింగ్ లో నవదుర్గ "అమ్మవారి రూపం ఏదైనా" మట్టి తో చేసే బొమ్మల్లో మొదటి రెండు విభాగాలు ఏవైనా పది మట్టితో వారికిష్టమైన బొమ్మలు "వంట సామాగ్రి, పండ్లు, కూరగాయలు" తర్వాతి విభాగాలు అమ్మవారి విగ్రహాన్ని చేయవలసి ఉంటుంది. పోటీలో వాడబడే మట్టి, డ్రాయింగ్ షీట్స్ తామే ఇస్తామని ఇతర కావలసిన వస్తువులు వెంట తెచ్చుకోవాలని సూచించారు. వివరాలకు 8143643337 నంబర్ లో సంప్రదించవచ్చని తెలిపారు.

# కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నాయకులు ఇమ్మానుయెల్ రాజ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/స్టేషన్ ఘనపూర్:**

రఘునాథపల్లి మండల యూత్ అధ్యక్షులు గొల్లోరి పృథ్వీరాజ్ సోదరి అర్చన – అజయ్ ల ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిరా కుమారుడు సింగపురం ఇమ్మానుయేల్ రాజ్ కంచనపల్లి గ్రామానికి విచ్చేసి కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్,నియోజకవర్గ ముఖ్య నాయకులు,మండల సీనియర్ నాయకులు వల్లల పురుషోత్తం,మల్లేష్, రవీందర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలిక కుటుంబానికి అండగా ఉంటాం

### కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం

### నిందితున్ని కఠినంగా శిక్షించాలని సిద్దిపేట సీపీ అనురాధకు వినతి పత్రం అందజేత



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో కురుమ సామాజిక వర్గానికి చెందిన బండారి కుమార్,బండారి పద్మ ల కుటుంబాన్ని రాష్ట్ర కురుమ సంఘం నాయకులు పరామర్శించారు. కురుమ సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశం అన్నారు. ఈ మేరకు గురువారం వారు ఆలేరు ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ తో బీర్ల ఐలయ్య,కురుమ సంఘము రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం సిద్దిపేట కమిషనర్ అనురాధ ను కలిసి కురుమ సంఘం నేతలు

వినతి పత్రం అందజేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అనంతరం గురువన్న పేట గ్రామన్ని కూడా సందర్శించారు. ఈ సందర్భంగా సంఘం పెద్దలు మాట్లాడుతూ బాలిక కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షెఫర్డ్ ఇండియా ఇంటర్ నేషనల్ అధ్యక్షులు బి.పుష్ప నాగేష్,కురుమ సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు సెవెల్లి సంపత్,

కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ తుల ఉమ,కురుమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కంచ రాములు,ఎర్రమల్ల సుధాకర్,బాల్దే సిద్దిలింగం,జూకంటి కిష్టయ్య,ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్,సిద్దిపేట జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు కోరే ఎల్లయ్య,కొత్తూర్ మాజీ జడ్పీటీసీ ఎమ్మె సత్యనారాయణ,యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం,తుమ్మొంట అరుణ్,బండారు నారాయణ,డా.ర్యాకాల శ్రీనివాస్,ఓయూ నేత జంగిడీ కమలాకర్,తిరుపతి,మంగ వెంకటేష్,మేకం యాదగిరి,జిల్లా కురుమ సంఘము నాయకులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కాగా జరగాలి

### అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో పరిశీలన కేంద్రానికి రావాలి

### ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం వేగవంతంగా జరగాలి

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

డి.ఎస్సి 2024 లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కాగా వేగవంతం గా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. డి.ఎస్సి 2024 లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం స్థానిక జిల్లా కేంద్రంలోని ప్రిస్టన్ హై స్కూల్ ల్లో జరుగుతుండగా...గురువారం కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఉపాధ్యాయ నియామక ప్రక్రియ కి సంబందించి అర్హత సాధించిన అభ్యర్థులధృవీకరణ పత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలన్నారు. క్వాలిఫై అయిన అభ్యర్థులతో కలెక్టర్ మాట్లాడారు. కౌంటర్లను పరిశీలిస్తూ తగు సూచనలు ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన కొరకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. ఎస్.ఏ.(స్కూల్ అసిస్టెంట్లు)లకు రెండు కౌంటర్లు, ఎస్.జి.టి. టసెకండరీ గ్రేడ్ టీచర్లుఊ లకు ఒకటి, తెలుగు,హిందీ పండిట్ లకు ఒకటి,మరొకటి పి.ఈ.టి.లకు కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు డిఇఒ వివరించారు. కాగా గురువారం మొత్తం 514 మంది అభ్యర్థులకు గాను 422 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి అయ్యిందని మిగతా వారు నేడు శుక్రవారం హాజరు కావచ్చని జిల్లా విద్యాశాఖాధికారి రాము తెలిపారు. కలెక్టర్ వెంట ఉమ్మడి వరంగల్,హన్మకొండ,జనగామ జిల్లాల పరిశీలకులు విజయ లక్ష్మి,విద్యా శాఖ అధికారులు శ్రీధర్,రామరాజు పాల్గొన్నారు.

# సర్వే లో అన్ని వివరాలు నమోదు కావాలి

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

### పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా జిల్లా లో ఎంపిక చేసిన కుటుంబాలలో జరుగుతున్న సర్వే తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తి స్థాయిలో పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపిక చేసిన కుటుంబాలలో గురువారం నుండి 7 వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియ కి సంబందించిన సర్వేను జనగాం మున్సిపాలిటీ పరిధిలో ని 24 వ వార్డు లో అలాగే స్టేషన్ ఘనపూర్ మండలం కి సంబందించి కన్నాయిపల్లి

లో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జెండర్,పుట్టిన తేదీ,వయసు,కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం,ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా ఏ ఒక్కటి మిస్ కాకుండా నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు కనీసం 50 కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకి నిర్ణీత గడువులోగా సర్వే పూర్తి కావాలన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )పింకేష్ కుమార్ జనగాం మండలం లోని పెద్దతండా లో జరుగుతున్న సర్వే ని అలాగే పాలకుర్తి మండలం రాఘవాపురం లో సర్వే తీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా...సర్వే చేస్తున్న బృందాల వారికి తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్,సంబంధిత తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.



**కొమురవెల్లి మండల మాజీ ఎంపీపీ కీర్తన గారి మామ పార్టీ సీనియర్ నాయకులు తలారి కిషన్ తండ్రి గాలయ్య గారు అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి అంతిమ యాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులని కలసి పరామర్శించారు.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/కొమురవెల్లి:**

# ఓపెన్ జిమ్ కి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి మెట్పెల్లి అక్టోబర్ 03:**

మెట్ పల్లి మండలంలోని వెంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి యొక్క ఎంపీ నిధులు ఐదు లక్షల రూపాయలతో నిర్మించబోయే ఓపెన్ జిమ్ కు కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ డా.కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ వ్యాయామం ప్రతీ ఒక్కరికీ శారీరక ఆరోగ్యం , మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వసంత్ విహార్ పేస్-1 కాలనీలో

# బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న

## కార్పొరేటర్,బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్

**రాజేంద్ర నగర్ /మన సాక్షి గొంతుక**



బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని 28వ డివిజన్ వసంత్ విహార్ పేస్-1 కాలనీలో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు ప్రారంభించిన కార్పొరేటర్,బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్.లో బతుకమ్మ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పువ్వులతో బతుకమ్మను పేర్చి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. వసంత్ విహార్ పేస్-1 కాలనీలో మహిళలు ఆధ్వర్యంలో వేడుకలు జరిగగా, మహిళలు అందరు రంగు రంగు చీరాలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. తొమ్మిది రోజులపాటు తొమ్మిది రకాల నైవేద్యాలతో తెలంగాణ అంతటా, బతుకమ్మ సందడి నెలకొంది. తొమ్మిది రోజులపాటు రోజుకు ఒక రకమైన నైవేద్యాన్ని బతుకమ్మకు సమర్పిస్తారు. మొక్కజన్నలు, జొన్నలు, సజ్జలు, మినుములు, శనగలు, పెసర్లు, పల్లీలు, నువ్వులు, గోధుమలు, బియ్యం, కాజు, బెల్లం, పాలు తొమ్మిది రోజులు బతుకమ్మకు నైవేద్యంగా సమర్పించడం సంప్రదాయం. మొదటి ఎనిమిది రోజులు ఈ నైవేద్యం తయారీలో యువకులు, యువతులు పాల్గొంటారు.తొమ్మిది రోజులపాటు బతుకమ్మను పూజించిన మహిళలు చివరి రోజైన సద్దుల బతుకమ్మ నాడు బడంగ్ పేట్ మున్సిపాలిటీ లోని స్థానిక చెరువులలో నిమజ్జనం చేస్తారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు యెన్నం కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, ఆమడపురం రాజు గౌడ్, పోచయ్య, వేణు గోపాల్ గౌడ్, కె. శ్రీ హర్ష, ఎన్.శ్రీనివాస్, మనీ, శ్రీనివాస్ రెడ్డి, రామావత్ శేఖర్, ఎస్. శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, కొండల్ రెడ్డి, తిరుమలయ్య, హేమ్లా నాయక్,వెంకటేష్, సాయిరాం,మదన్ మోహన్, రోహిత్, చారి, శ్రీశైలం, పర్వతయ్య, బిక్షపతి, వెంకట్ గౌడ్, రవి, నాగ రాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్క కు ఘన స్వాగతం పలికిన

# "ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు"

మంత్రి ధనసరి అనసూయ "సీతక్క" ఎంపీ కడియం కావ్య లకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించిన

-వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

-స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి

-వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ



**వరంగల్, అక్టోబర్ 03 (మన సాక్షి గొంతుక):**

పర్వతగిరి మండల పరిధిలోని పలు గ్రామాలలో పంచాయతీరాజ్ శాఖ నిధులతో నిర్మించబోతున్న రోడ్లకు శంకుస్థాపన చేసే కార్యక్రమానికి విచ్చేసిన పంచాయతీ రాజ్ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ "సీతక్క" ను ఎంపీ కడియం కావ్య లను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పర్వతగిరి మండల పరిధి ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు రోడ్లు నూతన భవనములకు "శంకుస్థాపన"

**వరంగల్, అక్టోబర్ 03 (మన సాక్షి గొంతుక):**



పర్వతగిరి మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా చెట్లను నాటి అనంతరం ఫ్యాక్స్ నూతన భవనము మరియు 500మెట్రిక్ టన్నుల గోదాముల మరియు శంకుస్థాపన చేసి అనంతరం పర్వతగిరి మండల పరిధిలోని కొంకపాక నుంచి షాపూర్ వరకు 2కోట్ల రూపాయలతో రోడ్డు మరియు కొంకపాక నుంచి జమాల్ పురం వయ్యా వడ్లకొండ చెరువు వరకు 2కోట్ల 57 లక్షలతో వేసే రోడ్డు మరియు జమాల్ పురం నుంచి వడ్లకొండ 2కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్డు మరియు పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు 2కోట్ల రూపాయలు రోడ్ల మరియు అనాంతరం నుంచి నల్లబెల్లి వరకు 70 లక్షల రూపాయలతో వేసే రోడ్డు అనాంతరం గ్రామం నుంచి లోహిత వరకు 1కోటి 80లక్షల రూపాయలతో వేసే రోడ్లకు శంకుస్థాపన చేసిన పంచాయతీరాజ్ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు ధనసరి అనసూయ "సీతక్క" మరియు ఎంపీ కడియం కావ్య లతో కలిసి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ శాఖ నుంచి సుమారు 12కోట్ల రూపాయల నిధులు కేటాయించిన మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుఇచ్చిన మాట ప్రకారం కట్టు బడి ఉండి రాష్ట్రంలో ఒక్కటి ఒక్కటి 6గ్యారంటీలను పేదలకు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. అలాగే పర్వతగిరి మండల కేంద్రంలో 24 గంటల పీహెచ్ ఆసుపత్రి ఉంది దాని 30 పడుకల ఆసుపత్రి గా మార్చేందుకు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి మంత్రి సీతక్క, ఎంపీ కావ్య కృషి చేయాలన్నారు. పర్వతగిరి గడ్డన పుట్టి మొన్న పారిస్ ఒలంపిక్ లో పరుగు పందెంలో 3వ స్థానం సాధించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీస్కొని వచ్చిన జీవంజీ దీప్తి కి అభినందనలు తెలియజేయడం జరిగింది.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం లోనే అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ బీజేపీ పార్టీల నాయకులు ఓర్వలేక మహిళల ప్రజా ప్రతినిధులను చూడకుండా అగౌర్వ పరుస్తున్నారు. ప్రతిపక్ష నాయకులు మరల ఇలాంటివి పునరావృతమైతే మా పార్టీ నాయకులు కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టేస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, ప్యాక్స్ ఛైర్మన్ల ప్రజా ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రసూన్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ

కొన్ని అనివార్య కారణాలవల్ల విస్తృత సేవలు అందించలే.

సంగెం గోపాల్ రెడ్డి వెల్లడి.

మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో



ప్రసూన్ రెడ్డి జయంతి సందర్భంగా ప్రసున్ కన్స్ట్రక్షన్ నిర్వాహకుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణి నిర్వహించారు.ప్రతి ఏట వివిధ గ్రామాల నుండి సంగెం గ్రామంలో తన నివాసం వద్ద 150 మంది మహిళలకు చీరలు పంపిణి చేసి విందు ఏర్పాటు చేసారు . అధిక సంఖ్యలో మహిళలు ప్రజలు తరలివస్తే పలు సమస్యలు తలెత్తుతాయని ఉద్దేశంతో ఈ సంవత్సరం నిర్వహించొద్దని భావించాం....కానీ మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పంపిణీ చేయకపోతే నిరాశ కలుగుతుందని భావించి ఈ కార్యక్రమం చేశామని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.

# రత్నాకర్ రావు విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 03:**



దివంగత నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి దివంగత నాయకుడు జువ్వాడి రత్నాకర్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ పశు వైద్య కళాశాల వేదిక వద్దకు ఉదయం పదకొండు గంటలకు ప్రజలు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి రావాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పిలుపునిచ్చారు.గురువారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుచు కోరుట్ల ప్రాంత అభివృద్ధికి జువ్వాడి రత్నాకర్ రావు చేసిన కృషి వెలకట్టలేనిదని అన్నారు.ఈ విగ్రహ ఆవిష్కరణకు మంత్రులు ఎమ్మెల్యే లు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరు అవుతున్నారని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావలసిందిగా కోరారు.ఇట్టి సమావేశంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాండ్ల సత్యనారాయణ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# సకల జనులకు అండగా ఆర్పీఐ పార్టీ

**-ఘనంగా ఆర్పీఐ అథవాలె పార్టీ 68వ ఆవిర్భావ వేడుక లో పాల్గొన్న**

**-రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్**




**వరంగల్, అక్టోబర్ 03 (మన సాక్షి గొంతుక):**



హనుమకొండ పట్టణ కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్పీఐ) 68వ ఆవిర్భావం సందర్భంగా పెద్దఎత్తున కార్యకర్తలు అంబేద్కర్ వాదుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆవిర్భావ వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ మాట్లాడుతూ.. ఈరోజు నుండి తెలంగాణ రాష్ట్రంలో ఆర్పీఐ పార్టీ తరపున లక్ష సభ్యత్వాల కార్యక్రమం మొదలుపెట్టడం జరుగుతుందని, నెలలో వచ్చే 20 తారీకు వరకు పూర్తి చేసి ఆరోజు జాతీయ అధ్యక్షుడు రాందాస్ అథవాలె కు అందజేస్తామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా ఇండ్లతో పాటు నిరుపేదలను గుర్తించి భూమి పంచే బాధ్యత ఆర్పీఐ పార్టీ తీసుకుంటుందని అథవాలె అన్నారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగొమ్ముల స్నేహలత, ఆర్పీఐ రాష్ట్ర నాయకుడు పిల్లి క్రిస్టఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర చంద్రమౌళి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు వక్కల కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎస్తేరు, హనుమకొండ పట్టణ అధ్యక్షుడు రేణిగుంట్ల శ్యాంసుందర్, జిల్లా యువత అధ్యక్షులు సౌరం రఘు, జిల్లా నాయకులు మంద రాజశేఖర్, ఓరుగంటి స్వామి, బుర్రి విజయ్, జన్ను భరత్, దుప్పటి ప్రమీల, సామెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శ

**మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల ఎంపిటిసిల పోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ తల్లి నర్సమ్మకు కాలు ఫ్యాచర్ కావడంతో నీలిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వారిని పరామర్శించారు. జనగామ నియోజకవర్గం ప్రజలకు నీలిమ ఆసుపత్రిలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని ఎమ్మెల్యే పల్లా తెలియజేశారు.

# శ్రీ అష్టలక్ష్మీ దేవాలయంలో ప్రారంభం అయిన శరన్నవరాత్రి ఉత్సవాలు

## సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు...



మన సాక్షి గొంతుక కోరుట్ల ప్రతినిధి అక్టోబర్ 03: కోరుట్ల పట్టణ ఆదర్శ నగర్ లో గల శ్రీ అష్టలక్ష్మీ సహిత శ్రీ లక్ష్మి నారాయణ స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారు.ఇందులో భాగంగా ముందుగా శ్రీ హెూమం కార్యసిద్ధికై పంచామృతాలతో స్వామివారికి అభిషేకం సముద్రాల శ్రీరామా చార్యుల వైదిక నిర్వహణలో నిర్వహించారు.అనంతరం సాయంత్రం స్వామివారి రథోత్సవం సందర్భంగా మహిళలు స్వామివారికి మంగళహారతులతో స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అధ్యక్షులు బూరుగు రామస్వామి గౌడ్ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలకు అన్ని బత్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా ముందుగా స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు శ్రీ సూక్త లక్ష్మీ హెూమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బురుగు రామస్వామి సుభద్ర దంపతులతో పాటు ఆలయ ప్రధాన అర్చకులు ఇందుర్తి మధుసూదనా చారి పెరంబుదురి శ్రీనివాస్ , సముద్రాల శ్రీరామాచార్యులు , అభిరామాచార్యులు , శ్రీకాంతాచార్యులు , ఎలిశెట్టి భూమారెడ్డి , చౌటుకురి అంజయ్య , ముత్యాల గంగాధర్ , వెంకటేశ్వర్ రావు , ఇల్లేందుల వెంకట్రాములు , కోటగిరి మహేశ్ , నవీన్ నల్ల గంగాధర్, నర్సయ్య , శ్రీనివాస్, కిరణ్ ,రమేష్ , భక్తులు మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయలు ప్రారంభమైన దేవి శరన్నవరాత్రి ఉత్సవలు

## బాలత్రిపుర సుందరి దేవిగా దర్శనం



**మనసాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ఏడుపాయల్లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.మొదటి రోజు పాడ్యమిని పురస్కరించుకొని ముదురు పసుపురంగు వస్త్ర అలంకరణలో,బాలత్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది.రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి విచ్చేసి మంజీరా పాయల్లో గంగమ్మకు హారతి ఇచ్చారు.వనదుర్గమ్మకు



ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఈవో చంద్రశేఖర్ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు.గోకుల్ షెడ్ లో అమ్మవారికి అర్చనలు కొనసాగాయి.కాంగ్రెస్ నేత,మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మొదటి రోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇందులో భాగంగా మండల మాజీ ఎంపీపీ చందన రెడ్డి,నాయకులు ప్రభాకర్ రెడ్డి,గోవింద్ నాయక్,ప్రశాంత్ రెడ్డి,వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

